వైఎస్సార్ సీపీ మండల కమిటీల నియామకం

కడప కార్పొరేషన్ : వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు సీకేదిన్నె మండల కమిటీని నియమించినట్లు ఆ పార్టీ కేంద్ర కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. పార్టీ అధ్యక్షుడిగా జి.ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా కె.నాగమలిరెడ్డి, ఎస్.కువైట్‌బాషా, ప్రధాన కార్యదర్శులుగా డి.వేణు, ఎస్.రహమతుల్లా, కె.రామసుబ్బారెడ్డి, కోశాధికారిగా పి.పెంచల్‌రెడ్డి, కార్యదర్శులుగా ఎస్.సుబ్బరాయుడు, సి.లక్ష్మిరెడ్డి, జి.కవిత, ఎ.వెంకటయ్య, జాయింట్ సెక్రటరీలుగా జి.వెంకటసుబ్బారెడ్డి, జి.యల్లారెడ్డి, ఎం.విశ్వనాథ్, సభ్యులుగా బి.రామాంజనేయలురెడ్డి, కె.రామాంజనేయులు, బి.నీలకంఠరెడ్డి, బాబునాయక్, అబ్దుల్, హరిచందన్, కె.సుబ్బారెడ్డి, మల్లికార్జునరెడ్డి, వెంకటరెడ్డి, నారాయణరెడ్డి, పాలకొండ్రాయుడు, రఘు, రాజారెడ్డి,వెంకటసుబ్బారెడ్డిలు నియమితులయ్యారు.

● చెన్నూరు మండల కమిటీ అధ్యక్షుడిగా జీఎస్ భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా సి.శ్రీనివాసులురెడ్డి, పి.నిత్యపూజయ్య, ప్రధాన కార్యదర్శులుగా ఎస్.శ్రీనివాసులురెడ్డి, ఎస్.హరికృష్ణ, బి.వెంకట సుబ్బయ్య, కోశాధికారిగా ఎ.ప్రసాద్‌బాబు, కార్యదర్శులుగా వై.రాజగోపాల్‌రెడ్డి, జీఎస్ భాస్కర్‌రెడ్డి, డి.నాగభూషణం, సి.ప్రమీల, సభ్యులుగా సదాశివారెడ్డి, లక్ష్మిదేవి, ఉమామహేశ్వర్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, యాస్మిన్, సద్దాం హుసేన్, లక్ష్మిదేవి, భాస్కర్‌రెడ్డి, రామలక్షుమ్మ, అమరావతి, లక్ష్మినారాయణమ్మ, సుంకమ్మ, స్వప్నిక, పుష్పలత, సుబ్బలక్షుమ్మ, వెంకటసుబ్బయ్యలు నియమితులయ్యారు.

● కమలాపురం మండల కమిటీ అధ్యక్షుడిగా ఎస్.రామకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులుగా మల్లికార్జునరెడ్డి, ఎస్.వెంకటరమణ, ప్రధాన కార్యదర్శులుగా యు.మహేశ్వర్‌రెడ్డి, ఎల్.ప్రభాకర్‌రెడ్డి, జి.శివారెడ్డి, కోశాధికారిగా జి.మల్లికార్జున, కార్యదర్శులుగా ఎం.సుబ్బన్న, డి.దస్తగిరి, ఆర్.రామకృష్ణారెడ్డి, ఎం.బాబు, సభ్యులుగా బాలుడు, ప్రవీణ, ఎలిజబెతమ్మ, చిన్నక్క, నాగలక్ష్మి, మాబుచాంద్, సుజాత, భాగ్యమ్మ, కుమారి, అంజనేయరెడ్డి, జౌరాణి, దస్తగిరి, విజయేంద్రారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, ప్రమీల, రాజేశ్వరిలు నియమితులయ్యారు.

● కమలాపురం నగర పంచాయతీ పార్టీ కమిటీ అధ్యక్షుడిగా సీఎస్ గంగాదర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎం.శ్రీనివాసరెడ్డి, ఎస్.మహమ్మద్ సాదిక్, ప్రధాన కార్యదర్శులుగా ఆర్.వీర నారాయణరెడ్డి, హిదాయ తుల్లా, ఎ.రాజారెడ్డి, కోశాధికారి ఎస్.కొండారెడ్డి, కార్యదర్శులుగా మస్తానయ్య, ఇర్ఫాన్‌బాషా, ఖా జాహుసేన్, ఎ.సురేష్, సభ్యులుగా సురేష్‌రాజు, శంకర్‌రెడ్డి, జయశంకర్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, సరోజమ్మ, జయమ్మ, ఎం.జయమ్మ, సౌజన్య, నాగేష్, జియా, మధు, శంకర్, నాగేశ్వరరెడ్డి, బాబ్జి, కె.చంద్రాయుడు, టీవీ సుబ్బరాయుడులు నియమితులయ్యారు.

● పెండ్లిమర్రి మండల పార్టీ కమిటీ అధ్యక్షుడిగా ఎం.చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులుగా కె.నాగేంద్రారెడ్డి, రామాంజనేయులురెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కె.రఘునాథరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, కోశాధికారిగా ఎం.రాజారెడ్డి, కార్యదర్శులుగా ఎస్.కృష్ణారెడ్డి, లక్ష్మిరెడ్డి, భాస్కర్, వెంకటసుబ్బారెడ్డి, సభ్యులుగా శివయాదవ్, సునీత, గౌరీశంకర్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, సుబ్బిరెడ్డి, ఎస్.సుబ్బరాయుడు, ఎస్.పాతయ్య, ఈశ్వర్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, చెన్నకేశవరెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, నారాయణ్, సుబ్బరామిరెడ్డి, నాగమల్లారెడ్డి, చెన్నకేశవరెడ్డి, ప్రసాద్, షరీఫ్, వెంకటయ్యలు నియమితులయ్యారు.

● వీరపునాయునిపల్లె మండల పార్టీ కమిటీ అధ్యక్షుడిగా ఎ.రఘునాథరెడ్డి, ఉపాధ్యక్షులుగా శివసుమన్‌కుమార్‌రెడ్డి, ఎస్.గంగయ్య, ప్రధాన కార్యదర్శులుగా బి.గంగిరెడ్డి, కె.సాంబశివారెడ్డి, ఎస్.రహమతుల్లా, కోశాధికారిగా ఎస్‌పీ శివాంజనేయరెడ్డి, కార్యదర్శులుగా ఆర్.విజయ్‌కుమార్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి, ఎస్.శివ సంధ్య, అనూరాధ, సభ్యులుగా ధర్మారెడ్డి, వెంకటరెడ్డి, చెంద్రాయుడు, సుబ్బారెడ్డి, వరలక్ష్మి, వీరభద్రారెడ్డి, విశ్వనాథ్, వెంకట తిరుమల్‌రెడ్డి, నాగిరెడ్డి, గౌరీ సుధ, ఆరాధన, తులసి, కృష్ణారెడ్డి, వెంకటేష్, శంకర్‌రెడ్డి, కేశవరెడ్డిలు నియమితులయ్యారు.

● వల్లూరు మండల పార్టీ అధ్యక్షుడిగా ఎ.వీరారెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎస్.శ్రీనివాసులు, ఎస్.సురేష్, ప్రధాన కార్యదర్శులుగా సి.లోకేశ్వర్‌రెడ్డి, ఎ.రమేష్, ఎం.నాగసుబ్బారెడ్డి, కోశాధికారిగా కె.వెంకట్రామిరెడ్డి, కార్యదర్శులుగా కె.ప్రతాప్‌రెడ్డి, జి.సుధాకర్‌రెడ్డి, వి.వెంకట రాజా, జి.రామసుబ్బారెడ్డి, సభ్యులుగా వరలక్ష్మి, రాయుడు, నరసింహా, వెంకట సుబ్బమ్మ, శారదమ్మ, నూరి, సావిత్రి, చిట్టిబాబు, రఘురామయ్య, మధుసూదన్‌రెడ్డి, విశ్వనాథరెడ్డి, వెంకటయ్య, ఎం.రాజేష్, నాగేంద్ర, బాలిరెడ్డి, లక్ష్మి నరసమ్మలు నియమితులయ్యారు.

డ్రైనేజీ పనులకు భూమి పూజ



డ్రైనేజీ పనులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి

చెన్నూరు : మండలంలో కోట్లాది రూపాయలతో పనులు చేపట్టామని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక లక్ష్మీనగర్‌లో ఆయన డ్రైనేజీ ప్రధాన కాలువ పనులకు భూమిపూజ చేసి మాట్లాడారు. లోతట్టు ప్రాంతాలైన లక్ష్మీనగర్, సరస్వతి నగర్, యానాది కాలనీ, కొత్త గాంధీనగర్, బెస్త కాలనీలలో వర్షం వచ్చిందంటే కాలనీల చుట్టూ నీరు పోక ప్రజలు ఇబ్బందులు పడేవారన్నారు. ఎంపీ అవినాష్ రెడ్డి నిధులనుంచి రూ.45 లక్షలతో రాజుల కాలనీ వద్ద నుంచి సరస్వతినగర్, లక్ష్మీనగర్, యానాదికాలనీ, గాంధీనగర్‌ల మీదుగా బెస్త కాలనీ ప్రధాన డ్రైనేజీకి కలపడం జరుగుతుందన్నారు. ఈ నీరంతా రామనపల్లి వంకలో కలిసిపోతుందన్నారు. ఈ పనులను వేగవంతంగా చేయాలన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ జీఎస్ భాస్కర్‌రెడ్డి, జెడ్పీటీసీ ముదిరెడ్డి దిలీప్‌రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్‌వీఎస్ఆర్, సొసైటీ అధ్యక్షుడు అల్లి శ్రీరామమూర్తి, వైస్సార్‌సీపీ నాయకులు, ఎంపీటీసీలు, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవాల్లో ఎమ్మెల్యే..

వీరపునాయునిపల్లె : మండల కేంద్రంలో ఆదివారం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి పలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. జీకేఎం, జీఎస్ఆర్ మినీ కల్యాణ మండపం, ఎస్ఆర్ ఫ్యామిలీ రెస్టారెంటు, చాయ్ కార్నర్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన నూతన సంవత్సర ముందస్తు వేడుకల్లో ఆయన పాల్గొని కేక్ కట్ చేయడంతో పాటు మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ వీర ప్రతాప్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి, వీరపునాయునిపల్లె ఎంపీటీసీ రాఘవ యాదవ్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు



ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి

కమలాపురం : నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. 2024వ సంవత్సరం నియోజకవర్గ ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు నింపాలన్నారు. ప్రజలు, కర్షకులు, కార్మికులు, విద్యార్థులు, ఉద్యోగులందరికి 2024లో అన్ని శుభాలు కలగాలని ఆయన ఆకాంక్షించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి సుపరిపాలన అందిస్తు ప్రజల మన్ననలు పొందుతున్నారని ఆయన సేవలను కొనియాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత ఒక్క మన సీఎంకే దక్కుతుందన్నారు. 2024లో మరిన్ని సేవలు అందించి ప్రజల నుంచి ప్రశంసలు అందుకుంటారని ఆయన తెలిపారు. అలాగే త్వరలో జరిగే ఎన్నికల్లో మన కుటుంబ సభ్యునిగా ఉన్న జగనన్నకు మరో సారి సీఎంగా గెలుపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అలాగే ఆర్టీసీ చైర్మన్ దుగ్గాయపల్లె మల్లికార్జునరెడ్డి నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.















గంగమ్మతల్లికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో గంగమ్మతల్లి

చింతకొమ్మదిన్నె : మండలంలోని బుగ్గలేటిపల్లి-కొత్తపేట సమీపంలోని గంగమ్మ ఆలయంలో ఆదివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అమ్మవారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చనతో పాటు ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకోవడానికి మండలంలోని భక్తులే కాకుండా జిల్లా నలు మూలల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి అమ్మవారి దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ చైర్మన్ విశ్వనాథరెడ్డి, పి.ఓ.సురేష్ కుమార్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

కమలాపురం : అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గుంటి వేణుగోపాల్, ఏరియా కార్యదర్శి పి.చంద్రశేఖర్ తెలిపారు. తమ సమస్యలు పరిష్కరించాలని స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మెకు ఆదివారం వారు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారికి రూ.26వేల కనీస వేతనం ఇవ్వాలన్నారు.

సమాజ సేవా పౌరులుగా ఎదగాలి

వేంపల్లె : విద్యార్థులు సమాజ సేవా పౌరులుగా ఎదగాలని ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమార్‌స్వామి గుప్తా అన్నారు. ఆదివారం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ విభాగం విద్యార్థులు మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడం వల్ల మానవాళి మనుగడకు ఎంతో ఉపయోగమన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ మధుసుదన్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన పాదయాత్ర

లింగాల : మండలంలోని అంబకపల్లె గ్రామం నుంచి కేరళ రాష్ట్రంలోని శబరిమలైకు 24 రోజుల పాటు పాదయాత్ర చేసిన శ్రీనివాసులరెడ్డి ఆదివారం శబరిమలైకు చేరుకున్నారు.









3న పింఛన్ పంపిణీ

మైదుకూరు : మైదుకూరు మండలం, మున్సిపాలిటీలోని అవ్వా తాతలకు, ఇతర లబ్ధిదారులకు పింఛన్ సొమ్మును జనవరి 3వ తేదీన పంపిణీ చేయనున్నారు. కొత్తగా మంజూరైన వారికి, పాత వారికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పింఛన్ సొమ్మును రూ.2,750 నుంచి రూ.3వేలకు పెంచిన విషయం తెలిసిందే. ఈ సొమ్ము జనవరి 3వ తేదీ ఉదయం 10 గంటలకు మైదుకూరు జెడ్పీ హైస్కూల్ మైదానంలో పింఛన్ పంపిణీ సంబరం కార్యక్రమంలో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి పంపిణీ చేయనున్నారు.



శనగ పంటకు నీటి తడులు


పైపుల ద్వారా శనగ పంటకు నీటి తడులు అందిస్తున్న రైతు


స్ప్రింకర్ల ద్వారా శనగ పంటను తడుపుతున్న దృశ్యం

పెద్దముడియం : మండలంలో మైలవరం జలాశయం కాలువల కింద సాగు చేసిన శనగ పంటకు రైతులు ముమ్మరంగా నీటి తడులు అందిస్తున్నారు. తీవ్ర వర్షాభావం వలన పంటల సాగుకు వర్షం పడకపోవడం వలన మొదట బీడు భూములకు ఎకరాకు రూ.6 వేలు ఖర్చు పెట్టి నీటి తడులను అందించారు. అనంతరం సాగుచేసిన శనగ పంటకు తేమ తక్కువ కావడం, పంట ఎండిపోతుండటంతో మళ్లీ ఎకరాకు రూ.6 వేలు ఖర్చుపెట్టి నీటి తడులను అందిస్తున్నారు. ఒక్క ఎకరాకు నీటి తడుల కోసం రూ.12 వేలు ఖర్చు చేయాల్సివస్తోందని పంట దిగుబడి చేతికొచ్చేసరికి మొత్తంగా ఎకరాకు రూ.30 వేలు పైగా ఖర్చువస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ


బాధితులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఎర్రగుంట్ల : పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనారోగ్యంతో బాధపడుతున్న ఆపరేషన్ చేయించుకున్న బాధితులకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

చర్చిలకు కేకుల పంపిణీ

మండలం, పట్టణ పరిధిలోని చర్చిలకు 2024 సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి నూతన సంవత్సర కేకులను అందజేశారు. సందర్భంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి, అలాగే ఎమ్మెల్యే డాక్టరు ఎం సుధీర్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్నారని తెలియజేశారు.

ముద్దనూరులో..

ముద్దనూరు : నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మునిరాజారెడ్డిలు మండలంలోని చర్చిలకు కేక్‌లను పంపిణీ చేసినట్లు పార్టీ కన్వీనర్ శ్రీధర్‌రెడ్డి తెలిపారు. 2024 జనవరి 1, నూతన సంవత్సర ప్రారంభం సందర్భంగా చర్చిలతో పాటు కోడిగాండ్లపల్లె సమీపంలోని మానసిక అనాథలకు ఆదివారం న్యూయర్ కేక్‌లను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు.





పులివెందులలో అభివృద్ధి పనుల పరిశీలన


పనులను పరిశీలిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి

పులివెందుల టౌన్ : పట్టణంలోని మెయిన్ బజార్‌లో జరుగుతున్న సెంట్రల్‌బోలె వార్డు పనులను ఆదివారం మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డితో కలసి పరిశీలించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. యూజీడీ మ్యాన్‌హోల్స్ రోడ్డు లెవెల్‌కు నిర్మించి సమస్యలేకుండా చూడాలని కాంట్రాక్టర్లకు సూచించారు. కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కష్టపడేవారికే పార్టీలో గుర్తింపు ఉంటుంది

పులివెందుల రూరల్ : కష్టపడేవారికి వైఎస్సార్‌సీ ప్రభుత్వంలో తగిన గుర్తింపు ఉంటుందని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి అన్నారు. దూదేకుల నూరుబాషా రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్‌గా ఎన్నికైన రసూల్‌కు ఆదివారం వైఎస్ మనోహర్‌రెడ్డి నివాసంలో పొదుపు సంఘాల మహిళల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రసూల్‌ను మహిళలు శాలువా కప్పి సన్మానం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాదు, సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధరరెడ్డి వైఎస్సార్ సీపీ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



తాగి వాహనాలు నడపొద్దు

పోరుమామిళ్ల: నూతన సంవత్సరమని అతి చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్‌ఐ మల్లికార్జునరెడ్డి హెచ్చరించారు. మద్యం తాగి ఇష్టారాజ్యంగా వ్యవహరించినా, వాహనాలు వేగంగా నడిపినా కఠిన చర్యలు తప్పవన్నారు.

















ఉపాధి నిధులతో ఆకర్షణీయంగా గ్రామీణ రహదారులు

- గ్రామాలను కలుపుతూ మట్టి రోడ్ల నిర్మాణాలు
- పొలాల మధ్య రోడ్ల నిర్మాణంతో తొలగిన ఇబ్బందులు
- హర్షం వ్యక్తం చేస్తున్న ఆయా గ్రామాల ప్రజలు


ఉపాధి నిధులతో రోడ్ల నిర్మాణంతో అందంగా తయారైన రహదారి


గొందిపల్లె - పెద్దజూటూరు గ్రామాల మధ్య పూర్తయిన మట్టి రోడ్డు

వేముల : గ్రామాల మధ్య ఉపాధి నిధులతో రోడ్ల నిర్మాణాలు చేపట్టడంతో గ్రామీణ రహదారులు ఆకర్షణీయంగా రూపుదిద్దుకున్నాయి. పులివెందుల నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో గ్రామాలను కలుపుతూ మట్టి రోడ్ల నిర్మాణం చేపట్టారు. దీంతో ఆయా గ్రామాల మధ్య ప్రజలు రాకపోకలు సాగించేందుకు మార్గం సుగమమైంది. గతంలో గ్రామీణ రహదారులను పట్టించుకోకపోవడంతో ముళ్ల పొదలతో నిండి రాకపోకలతో తీవ్ర ఇబ్బందులు ఉండేవి. దీంతో గ్రామాల మధ్య రాకపోకలు సాగించేందుకు వీలు లేకుండాపోయింది.

కొన్నిచోట్ల మండల కేంద్రాన్ని చుట్టి గ్రామాలకు చేరుకునే పరిస్థితి ఉండేది. అయితే గ్రామాల మధ్య రహదారులకు మరమ్మతులు చేపట్టి మట్టి రోడ్ల నిర్మాణాలు పూర్తి కావడంతో ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల మధ్య మట్టి రోడ్ల నిర్మాణాలు గ్రామస్తులకు ఎంతగానో దోహదపడుతున్నాయి. గ్రామాల మధ్య లింకు రోడ్ల నిర్మాణాలతో సౌకర్యంగా ఉందని గ్రామాల ప్రజలు అంటున్నారు.

గ్రామాల మధ్య తొలగిన రహదారుల సమస్య :
నియోజకవర్గంలోని ఆయా మండలాల పరిధిలోని గ్రామాల మధ్య మట్టి రోడ్ల నిర్మాణంతో రహదారుల సమస్య తొలగిపోయింది. నియోజకవర్గ వ్యాప్తంగా విరివిగా గ్రామాలను కలుపుతూ లింకు రోడ్లను నిర్మించారు. ఈ రోడ్ల నిర్మాణంతో ప్రజలకు గ్రామాలకు చిన్న చిన్న పనులకు వెళ్లేందుకు సమస్య లేకుండాపోయింది. అంతేకాక ఒక గ్రామం నుంచి మరొక గ్రామానికి కూలీలు తరలించేందుకు సులువుగా ఉందని గ్రామస్తులు అంటున్నారు.

దీంతో ఆటోలకు బాడుగ ఖర్చులు తగ్గుతున్నాయని.. త్వరగా పనులు చేసే ప్రాంతాలకు వెళ్లేందుకు ఇబ్బందులు తొలగిపోయాయి. అంతేకాక కొన్ని గ్రామాల మధ్య మట్టి రోడ్ల నిర్మాణాలు పూర్తి కావడంతో బీటీ రోడ్డును నిర్మించి రోడ్లను ఆధునీకరించారు.

పొలాల మధ్య తొలగిన దారి సమస్య :
గ్రామాల్లో తీవ్రంగా వేధించే సమస్య పొలాల మధ్య ఉన్న రహదారి సమస్య. అయితే ఉపాధి నిధులతో పొలాల మధ్య మట్టి రోడ్ల నిర్మాణాలు చేపట్టారు. గతంలో పొలాల మధ్య ఎద్దుల బండ్లు, ట్రాక్టర్లు సేద్యాలకు వెళ్లలేని పరిస్థితి. పొలాల మధ్య రహదారులు లేక రైతులు పడుతున్న ఇబ్బందులు అంతా ఇంతా కాదు. దీంతో పొలాలకు మట్టి రోడ్లు పూర్తి కావడంతో రైతులకు ఇబ్బందులు తొలగిపోయాయి. పొలాల నుంచి పంట ఉత్పత్తులను తరలించేందుకు సులువుగా ఉందని రైతులు అంటున్నారు. పొలాల మధ్య రహదారులు అందంగా రూపుదిద్దుకున్నాయని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

భవిష్యత్తు తరాలకు మార్గదర్శకులుగా ఉండాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

జమ్మలమడుగు : రిటైర్డు అయిన ఉద్యోగులు భవిష్యత్తు తరాలకు మార్గదర్శకులుగా ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి అన్నారు. ఆదివారం 75వ జాతీయ పెన్షనర్స్ డే సందర్భంగా అధ్యక్షుడు దేవదానం స్థానిక ఆర్డీఓ కార్యాలయ సభాభవనంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పిల్లలు ఎక్కువగా సెల్‌ఫోన్‌లు వాడుతూ తక్కువ వయసులోనే కంటిచూపుపై ప్రభావానికి గురి అవుతూ తీవ్ర అనారోగ్యాల బారిన పడుతున్నారన్నారు. విడియో గేమ్స్‌లకు దూరంగా పెట్టించాలని సూచించారు. రిటైర్డు అయిన ఉద్యోగులు పాఠశాలలకు వెళ్లి విద్యార్థులకు మంచి చెడులను వివరించాలన్నారు. పెద్దల పట్ల గౌరవం భావాలు, తల్లిదండ్రుల విలువలను తెలపాలన్నారు. అనంతరం రిటైర్డు అయిన 8 మంది ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు పొన్నారి దస్తగిరి, మున్సిపల్ వైస్ చైర్మన్ సింగరయ్య, పోరెడ్డి రామలక్షుమ్మ, మార్కెట్ యార్డు చైర్మన్ రమణారెడ్డి, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

మానవత సేవలు మరువలేనివి

పులివెందుల టౌన్ : మానవత స్వచ్ఛంద సేవాసంస్థ సేవలు మరువలేనివని పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక చిన్నన్న రూముల వీధిలో ఉన్న మానవత స్వచ్ఛంద సేవాసంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మందికి సేవలు అందించిన సేవాసంస్థ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సేవాసమితి సభ్యులు ఆయనను సత్కరించారు. సేవాసంస్థ తరుపున దివ్యాంగులకు ఆయన చేతుల మీదుగా ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఏపీజీబీ మేనేజర్ రాజేష్, హెచ్ ఎం బాబురెడ్డి, ప్రొద్దుటూరు మెజిస్ట్రేట్ శ్రీనివాసులు, మానవత చైర్మన్ డి.వి.కొండారెడ్డి, పెన్షనర్ల సంఘ అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, మానవత సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు సుబ్బరాయుడు, చంద్రశేఖర్ రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.


ఆర్థికసాయం అందజేస్తున్న ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి తదితరులు

వైఎస్సార్ సీపీ ప్రొద్దుటూరు మున్సిపల్ పార్టీ కమిటీ నియామకం

కడప కార్పొరేషన్ : వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు మున్సిపల్ పార్టీ కమిటీని నియమించినట్లు ఆ పార్టీ కేంద్ర కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. పార్టీ అధ్యక్షుడిగా కామిశెట్టి సుబ్రమణ్యం (బాబు), ఉపాధ్యక్షులుగా ఎం.వెంకట సుబ్బారెడ్డి, ఉట్టి నాగశ్యానమ్, ప్రధాన కార్య దర్శులుగా పి.ఓబుల్‌రెడ్డి, మారుతిప్రసాద్, షేక్ ఇర్ఫాన్, కోశాధికారి గా బి.వంశీధర్‌రెడ్డి, కార్య దర్శులుగా సి.అనిల్‌కుమార్‌రెడ్డి, లక్కిరెడ్డి పవన్‌కుమార్‌రెడ్డి, సుబ్బరాయుడు, పి.బాలాజీ, జి.ప్రభాకర్‌రెడ్డి, ఎస్.ప్రభుకుమార్, సభ్యులుగా ఎన్.నాగేంద్రారెడ్డి, కె.శివ వేమయ్య, బి.నాగరాజు, జి.మనో హర్, జి.పద్మావతిరెడ్డి, ఐ.పవన్‌కుమార్, హనీఫ్, ఎం.సంజీవకర్ణ, బి.సూర్యనారాయణ, చాంద్‌బాష, నరసింహులు, దస్తగిరి, జయశంకర్, రామాంజనేయులు నియమితులయ్యారు.

గౌడ సంఘం క్యాలండర్ ఆవిష్కరణ


నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కొండయ్య, తదితరులు

పులివెందుల రూరల్ : పట్టణంలోని మిట్టమల్లేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం 2024 సంవత్సరం క్యాలెండర్‌ను పులివెందుల తాలూకా గౌడ సంఘం అధ్యక్షుడు కొండయ్య ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ సంఘంలోని ప్రతి ఒక్కరూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, ఈడిగ గౌడ సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. నూతన సంవత్సరంలో ప్రజలందరూ సంతోషంగా జీవించాలన్నారు. సంఘం ఆధ్వర్యంలో కులదైవం అయిన రేణుక యల్లమ్మతల్లి ఆలయానికి సంబంధించి త్వరలోనే సభ్యులతో చర్చిస్తామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ, గౌరవ అధ్యక్షులు వెంకటసుబ్బయ్య, పెద్ద రమణ, చిన్నరమణ, ఆర్.మురళీ, కండెక్టర్ మధు, కళ్యాణి, ఉమాదేవి, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల అభివృద్ధికి ప్రత్యేక కృషి


దివ్యాంగులకు ట్రైసైకిళ్లను అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఎర్రగుంట్ల : దివ్యాంగుల అభివృద్ధి కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే ఎంసుధీర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో 64వ ప్రపంచ దివ్యాంగుల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా దివ్యాంగులకు ప్రత్యేక సదుపాయాలు కల్పించారన్నారు. కోట్లాది రూపాయలతో దివ్యాంగులకు ట్రైసైకిల్స్, బ్యాటరీ సైకిల్స్, ఎలక్ట్రికల్ బైక్స్‌ను అందజేశారన్నారు. వినికిడి యంత్రాలు, కర్రలు అందించారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు


మాట్లాడతున్న సీఐ చాంద్‌బాషా

వేంపల్లె : నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నిభందనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ చాంద్‌బాషా తెలిపారు. ఆదివారం ఆయన కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా వేడుకలను జరుపుకోవాలన్నారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడప రాదన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కల్పించరాదన్నారు. రోడ్లపైన కేక్ కటింగ్‌లు చేసిన, మద్యం సేవించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వేడుకలను కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకోవాలన్నారు.

బద్వేలు టీడీపీలో అసమ్మతి స్వరం

అట్లూరు: బద్వేలు తెలుగుతమ్ముళ్లలో అసమ్మతి సెగలు చాపకింద నీరులా సాగిపోతున్నాయి. బద్వేలు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బొజ్జా రోషన్నను మాజీ ఎమ్మెల్యే విజయమ్మ అధిష్టానాన్ని ఒప్పించడంతో వ్యతిరేక వర్గం అట్లూరు మండలంలో భవిష్యత్తు కార్యాచరణపై రహస్య సమావేశం నిర్వహించినట్లు సమాచారం. గత ఎన్నికల్లో టీడీపీ తరఫున పోటీ చేసి ఓటమి పాలైన ఓబులాపురం రాజశేఖర్ పార్టీని నమ్ముకుని పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొంటూ ఉన్నారు. ఈ సారి కూడా తనకే టీడీపీ టికెట్ ఇస్తారని ఆయనతో పాటు ఆయన అభిమానులు ఆశించారు. ఈ నేపథ్యంలో బద్వేలు ఇంచార్జ్ విజయమ్మ తమ పలుకు బడిని ఉపయోగించి రాజశేఖర్‌ను పక్కన పెట్టి ప్రభుత్వ ఉద్యోగి అయిన బొజ్జా రోషన్న 2024 ఎన్నికలలో పోటీ చేస్తారని ప్రకటించారు. అంతేకాదు ఆయనను బలపరుస్తూ విజయమ్మ తనయుడు రితీష్‌కుమార్‌రెడ్డి బద్వే లు నియోజక వర్గంలో పాదయాత్ర చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన పాదయాత్రకు రాజశేఖర్ వర్గం దూరంగా ఉంది. దీంతో ఆయన వర్గం ఆది నుంచి తెలుగుదేశం పార్టీలో కొనసాగుతున్న సీనియర్ నాయకులు విజయమ్మకు వ్యతిరేకంగా ఆదివారం అట్లూరు మండల పరిధిలోని సీనియర్ నాయకుడు మాజీ మండల టీడీపీ అధ్యక్షుడు కొత్తపు మునిరెడ్డి నివాసంలో నియోజక వర్గనాయకులు రహస్య సమావేశం నిర్వహించినట్లు విశ్వసనీయ సమాచారం.